సంక్షేమ రంగానికి పెద్ద పీట : మంత్రి పొంగులేటి

సైడ్ డ్రైన్‌కు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొంగులేటి

కూసుమంచి (నేలకొండపల్లి), జూలై 22: రాష్ట్రం అప్పుల్లో ఉన్నా పేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతున్నదని అందుకు కావాల్సిన నిధులను కేటాయించి అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉన్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నేలకొండపల్లిలో రూ.15 లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రైన్, బోదులబండలో రూ.10 లక్షలతో ఆసుపత్రి ప్రహరీ, బోదులబండ, భైరవునిపల్లి క్రాస్ రోడ్డు కోయగూడెం మీదుగా రూ. 7.90 కోట్లతో నిర్మించే రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పాలేరును అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, ఆర్డీవో గణేశ్, శాఖమూరి నెల్లూరి భద్రయ్య, మైసా సత్యం, వంగవీటి నాగేశ్వరరావు, కొర్లకుట నాగేశ్వరరావు,తమ్మినేని నవీన్, కళ్లె వెంకటరెడ్డి, కొడాలి గోవింద, చెరువు స్వర్ణ, బొడ్డు బొదయ్య, జర్రిపోతుల అంజి, ఎంపీటీసీ దోసపాటి కల్పన, రాయపుడి నవీన్, జర్రిపోతుల సత్యనారాయణ, బచ్చల కూర నాగరాజు, అధికారులు పాల్గొన్నారు.

లక్ష్యసాధన కోసం కృషి చేయాలి : కలెక్టర్

బీసీ స్టడీ సర్కిల్ శిక్షణలో మాట్లాడుతున్న కలెక్టర్

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 22: లక్ష్య సాధన కోసం పట్టుదలతో కృషి చేయాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. ఖమ్మం లోని బీసీ స్టడీ సర్కిల్లో కొనసాగుతున్న గ్రూప్-1 ఉచిత శిక్షణ తరగతులను సోమవారం ఆయన పరిశీలించారు. శిక్షణార్థులకు పలు సూచనలు చేశారు. ఎప్పుడూ శ్రమపైనే దృష్టిపెడితే కచ్చితంగా ఫలితం వస్తుందన్నారు. సిలబస్‌ను అనుసరించాలని, ఒకరికొకరు సహకరించుకోవాలని సూచించారు. నిరాశ నిస్పృహలకు లోనుకావద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకు వెళ్లాలని హితబోధ చేశారు. శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ట, స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,**ఖమ్మం-1 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనవా చేయించుకొని **దర్మసోతు అచ్చాలి (అలియాస్) కమలి**, W/o : నరసిమ (అలియాస్) నరసింహ, వయస్సు : 40 సం॥లు, **వృత్తి** : కూలీ, **నివాసం** : ఇ.నెం. 14-4-112, బాలపేట, ఖమ్మం నగరం మరియు ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం నగర మున్సిపల్ కార్పోరేషన్‌లోని బల్లేపల్లి ఏరియాలోని బాలపేట నందు గల A.C. Sheet Roof House ఖాళీ స్థల యుక్తముగా గల మున్సిపల్ ఇంటి నెం. 14-4-112 (Property Tax Assessment No. 1106047781) గల మొత్తం విస్తీర్ణం: 250-75 చ॥గ॥లు = 209-65 చ॥మీ॥లు, నిర్మాణ వైశాల్యం : A.C. Sheet Roof House : 637-28 Sqf.Fts (Including Toilets) గల స్థిరాస్తి నందు విద్యుత్ ఫిట్టింగ్స్ మరియు సమస్త ఫిక్చర్స్ యుక్తముగా, **డాక్యుమెంట్ నెం. 5267/2024** గల గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : మున్సిపల్ కార్పోరేషన్ రోడ్, **పడమర** : డి.చంద్రు గారి ఇల్లు మరియు డి.ఉపేందర్ గారి ఇల్లు, **ఉత్తరము** : బి.భద్రు గారి ఇల్లు, **దక్షిణం** : మున్సిపల్ కార్పోరేషన్ రోడ్.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనవా చేయించుకొని **బోడ భద్రమ్మ**, W/o : **హేమ్లా, వయస్సు** : 52 సం॥లు, **వృత్తి** : కూలీ, **నివాసం** : బీచరాజుపల్లి తండ గ్రామము, తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి పరిధిలోని, తిరుమలాయపాలెం మండలము, ఎదుళ్లచెర్వు గ్రామ రెవిన్యూ, బాలాజి నగర్ తండ గ్రామ పంచాయితి పరిధిలోని, బీచరాజుపల్లితండ గ్రామ కంఠం నందు గల ఇ.నెం. 1-22 (అసెస్మెంట్ నెం. 22) యొక్క స్థలము విస్తీర్ణం. 233.60 చ॥గ॥లు లేక 195.32 చ॥మీ॥లు అందులో నిర్మించబడిన = R.C.C. Roof House యొక్క నిర్మాణ వైశాల్యం. 365.11 చ॥అ॥ (Including Toilets), **డాక్యుమెంట్ నెం. 1935/2024** గల ఈ దాన సెటిల్‌మెంట్ దస్తావేజు స్థిరాస్తినకు సరిహద్దులు : **తూర్పు** : House of Maloth Ramesh, **పడమర** : G.P. Road, **ఉత్తరము** : G.P. Road, **దక్షిణం** : House of Boda Ramu.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

హోంగార్డుకు సన్మానం

మామిళ్లగూడెం, జూలై 22: ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డు సీహెచ్ నాగేశ్వరరావును సీపీ సునీల్‌దత్ న్మానించారు. ఖమ్మం లోని తన కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖకు మంచి సేవలు అందించి అధికారుల మన్ననలు పొందారని గుర్తుచేశారు. ఆర్ఐ కామరాజు, హోంగార్డు ఆర్ఐ సురేష్, హోంగార్డ్సు ఆఫిసర్స్ సంక్షేమ సంఘం బంక శ్రీను, నీరజ, నాగరాజు, రవి పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం -3 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనవా చేయించుకొని **మద్దాలి శివప్రసాద్ బెనర్జి**, తండ్రి: **మురళీకృష్ణ, వయస్సు** :32సం॥లు, వృత్తి: ఎంప్లాయి, **నివాసం:** ఫ్లాట్ నెం.G4, మైత్రి అపార్ట్‌మెంట్, గొళ్ళగూడెం, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి 1 : జిల్లా రిజిష్ట్రార్, జిల్లా సబ్ రిజిష్ట్రార్, జిల్లా రిజిస్ట్రేషన్ పరిధిలోని, ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మండలం, వరదయ్యనగర్, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని స్థల విస్తీర్ణం. 355.55 చ॥గ॥లు = 297.28 చ॥మీ॥లు, ఫ్లాట్ నెం. 78 పార్ట్ ఆఫ్ సర్వే నెం. 119, **డాక్యుమెంట్ నెం. 8887/2016**, గల ఆస్తికి హద్దులు : **తూర్పు** : ఫ్లాట్ నెం.79, **పడమర** : 40'-0'' Wide Road, **ఉత్తరం** : ఫ్లాట్ నెం. 80, **దక్షిణము** : ఫ్లాట్ నెం. 77.
షెడ్యూలు ఆస్తి 2 : జిల్లా రిజిష్ట్రార్, జిల్లా సబ్ రిజిష్ట్రార్, జిల్లా రిజిస్ట్రేషన్ పరిధిలోని, ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మండలం, ఖానాపురం హవేలీ, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సమస్త ఫర్నీచర్‌తో గల ఫ్లాట్ నెం. 201, 2nd Floor, with columns, beams & Roofs Ad-measuring 875.00 చ॥అ॥, ఖాళీ స్థల విస్తీర్ణం. 30.70 చ॥గ॥లు శ్రీ సాయి ఎన్‌క్లేవ్ బిల్డింగ్ కాంప్లెక్స్, ఫ్లాట్ నెం.78, సర్వే నెం.119లో గల ఇ.నెం. 4-2-780/201, కొత్త ఇంటి నెం. 15-8-1055/201, **డాక్యుమెంట్ నెం. 8887/2016**, గల ఆస్తికి హద్దులు : **తూర్పు** : Open to Sky, **పడమర** : Open to Sky with corridor & Plot No.202, **ఉత్తరం** : Open to Sky **దక్షిణము** : Open to Sky

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME
★I, **BOUCHU PANIKUMAR** alias PHANI NUTHALAPATI, S/o. Rangaiah Nuthalapati, R/o. 16-11-16/94, Sripuram Colony, Moosarambagh, Amberpet, Malakpet Colony, Hyderabad, Telangana-500 036. Changed My Name to NUTHALAPATI PHANI KUMAR.
NT-325892

CHANGE OF NAME
I, **FIRDOZE (Old Name)** D/o. Mohammed Wahab Ali R/o. H.No. 8-5-77/C, Jammi Banda Road Khammam - 507001, Telangana State. I have name correction known as MOHAMMED FIRDOZE for all purposes

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

కొత్త న్యాయచట్టాల్లో సవరణకు చొరవ చూపాలి

వద్దిరాజుకు ఖమ్మం బార్ అసోసియేషన్ బాధ్యుల వినతి

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజుకు ఢిల్లీలో వినతిపత్రం అందిస్తున్న ఖమ్మం బార్ అసోసియేషన్ బాధ్యులు

ఖమ్మం లీగల్, జూలై 22: కొత్త న్యాయ చట్టాల సవరణకు చొరవ చూపాలని ఖమ్మం బార్ అసోసియేషన్ బాధ్యులు కోరారు. సెంట్రల్ నోటరీ పబ్లిక్ అపాయింటెమెంట్, అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్లు తదితర అంశాలపై రాజ్యసభలో బీఆర్ఎస్ తరపున మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఖమ్మం బార్ అసోసియేషన్ ప్రతినిధులు రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రను సోమవారం ఢిల్లీలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వద్దిరాజు స్పందిస్తూ.. ఆయా సమస్యలను రాజ్యసభలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఆయా సమస్యలపై కేంద్ర న్యాయ శాఖ మంత్రికి టీఆర్ఎస్ తరపున లేఖ కూడా రాస్తానని మాట ఇచ్చారు. అనంతరం అసోసియేషన్ బాధ్యులు తాళ్లూరి దిలిప్‌చౌదరి, నేరెళ్ల శ్రీనివాస్, సంక్రాంతి రాజశేఖర్ తదితరులు ఢిల్లీలో మరికొందరు ఎంపీలను కూడా కలిసి వినతిపత్రాలు అందజేశారు.

కిమ్స్ ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ సేవలు

సర్జరీ థియేటర్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ సాంబమూర్తి

ఖమ్మం సిటీ, జూలై 22: గుండె శస్త్ర చికిత్సల్లో భాగంగా తమ ఆసుపత్రిలో అధునాతన పరికరాలతో బైపాస్ సర్జరీ సేవలు అందుబాటులోకి వచ్చాయని ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ సీనియర్ పిడియాట్రిక్ హార్ట్ సర్జన్ డాక్టర్ కోనా సాంబమూర్తి అన్నారు. హాస్పిటల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన బైపాస్ సర్జరీ, లామినార్ ఆపరేషన్ థియేటర్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయం ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి, చావా శివరామకృష్ణ, బాబురెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాంబమూర్తి, డాక్టర్ కృష్ణకిశోర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ వంటి మెట్రో నగరాలకే పరిమితమైన గుండె శస్త్ర చికిత్సల థియేటర్, అత్యాధునిక పరికరాలు, అనుభవజ్ఞులైన గుండె వైద్య నిపుణులు ఖమ్మం కిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో ప్రజలకు సేవలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వివిధ విభాగాల వైద్య నిపుణులు డాక్టర్ మల్లెంపాటి రవీంద్రనాథ్‌చౌదరి, డాక్టర్ రావెళ్ల రంజిత్, డాక్టర్ పెద్దిరెడ్డి సురేందర్‌రెడ్డి, డాక్టర్ మూరకొండ వినోద్‌బాబు, డాక్టర్ యార్లగడ్డ రజిత, డాక్టర్ శీలం శరిన్‌రెడ్డి, కిమ్స్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ధన్యజీవి దశరథి కృష్ణమాచార్యులు: నామా

ఖమ్మం, జూలై 22: దాశరథి కృష్ణమాచార్యులు ధన్యజీవి అని,ఆయన రగిల్చిన చైతన్య స్ఫూర్తే తెలంగాణ ఏర్పాటుకు బలాన్ని ఇచ్చిందని ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. దాశరథి జయంతి సందర్భంగా ఆయనను స్మరిస్తూ సోమవారం నామా ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన రచనలు.. తెలంగాణ సాహితీ రంగాల్లో విశేషమైన ప్రభావం చూపించాయని జ్ఞప్తికి తెచ్చారు.

ఖమ్మం రూరల్, జూలై 22: ప్రముఖ కవి దాశరథి కృష్ణమాచార్య జయంతి వేడుకలు మండలంలోని మంగళగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. తొలుత ఉపాధ్యాయులు దాశరథి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.

వైరారూరల్, జూలై 22: మండలంలోని గన్నవరం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం దాశరథి కృష్ణమాచార్య జయంతి నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు రాంబాబు కృష్ణమాచార్య చేసిన సేవలను కొనియాడారు.

పాతికేళ్ల నాటి బాల్య స్మృతుల సమాహారం

సమ్మేళనంలో పాల్గొన్న గురువులు, పూర్వ విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 22: తాము చదివిన పాఠశాలను విడిచి వివిధ వృత్తుల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం.. పాతికేళ్ల అనంతరం బాల్య స్మృతులు, స్నేహ పరిమళాల సమహారంగా మారింది. ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన 'మధు - ఠాగూర్ విద్యాలయాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం' పాతికేళ్ల జ్ఞాపకాలను తట్టి లేపింది. రెండు పాఠశాల విద్యార్థులకు కలిసి నిర్వహించిన కార్యక్రమంలో ఆరు దేశాల్లో స్థిరపడిన ప్రొఫెషనల్స్‌కి వేదికగా నిలిచింది. అప్పటి గురువులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. మధు స్కూల్ డైరెక్టర్ మల్లెంపాటి వీరభద్రం, ఠాగూర్ స్కూల్ డైరెక్టర్ సంక్రాంతి రవికుమార్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పాత బస్టాండ్‌లో డైనింగ్ హాల్ ప్రారంభం

ఖమ్మం, జూలై 22: ఖమ్మం పాత బస్టాండ్‌లో సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన డైనింగ్‌హాల్‌ను ఆర్‌టీసీ ఆర్ఎం సరిరామ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణ సమయంలో భోజనం చేయడానికి డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర సిబ్బంది ఇబ్బందులు పడకుండా ఈ డైనింగ్ హాల్‌ను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. డిపో మేనేజర్ దినేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం'

ఖమ్మం సిటీ, జూలై 22: ఖమ్మం జిల్లా సార్వజనీన ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్ అన్నారు. దవాఖానలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కొన్ని మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవమూ లేదన్నారు. ప్రజలు అపోహలను నమ్మకుండా తమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బీ.కిరణ్‌కుమార్, ఆర్ఎంవోలు డాక్టర్ రాంబాబు, డాక్టర్ వినాయక్ రాథోడ్ పాల్గొన్నారు.

వైద్యసేవల పట్ల ప్రజల్లో నమ్మకం పెంచాలి: కలెక్టర్

ఖమ్మం సిటీ, జూలై 22: ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల్లో నమ్మకం పెంచాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆదేశించారు. ఖమ్మం పెద్దాసుపత్రిని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన.. క్యాజువాలిటీ, ఫార్మసీ వార్డులను పరిశీలించారు. రోగుల సహాయకులతో మాట్లాడి సేవల గురించి ఆరా తీశారు. నాణ్యమైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బీ.కిరణ్‌కుమార్, ఆర్ఎంవోలు డాక్టర్ రాంబాబు, డాక్టర్ రాథోడ్ వినాయక్, డాక్టర్ అమర్‌సింగ్ పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్యకు కారకులపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న తాతా మధు, కమల్‌రాజు, సండ్ర, కూరాకుల, కొండబాల

మామిళ్లగూడెం, జూలై 22: జిల్లాలో రైతు ఆత్మహత్యకు కారకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కోరారు. ఈ మేరకు ఖమ్మం కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్‌ను సోమవారం ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, టీఎస్ సీడ్స్ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావులతో కలిసి వెళ్లి ఖమ్మం కలెక్టర్‌ను కలిసిన తాతా మధు.. జిల్లాలో పరిష్కారం చేయాల్సిన మరికొన్ని సమస్యలపైనా వినతిపత్రం అందించారు. ఘటనపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

సమస్యలు సత్వరం పరిష్కరించాలి : కమిషనర్

దరఖాస్తులను స్వీకరిస్తున్న కేఎంసీ కమిషనర్

ఖమ్మం, జూలై 21: ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కారాలు చూపాలని కేఎంసీ కమిషనర్ అభిషేక్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఖమ్మంలోని కేఎంసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి 34 వినతులను స్వీకరించారు. రెవెన్యూ సంబంధిత దరఖాస్తులు ఎక్కువగా రాగా వాటిని సాధ్యమైనంత తొందరగా పరిష్కరించాలని ఆర్‌వోను ఆదేశించారు.

వరదల పరిస్థితులపై అధికారుల సమావేశం

ఎర్రుపాలెం, జూలై 22: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహసీల్దార్ ఎం ఉషాశారద సోమవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు, తుఫాన్ ప్రభావం, వరదల పరిస్థితులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. అనంతరం వదరనీటి ప్రవాహ ప్రాంతాలను పరిశీలించారు. .

జమలాపురం ఆలయంలో వేదానంద మహారాజ్

ఎర్రుపాలెం, జూలై 22: జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని గంపలగూడెం మండలం తోటమూల గ్రామంలోని హిమాలయ ఆశ్రమం శ్రీవేదానంద సరస్వతీ మహారాజ్ సోమవారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో వేదానంద సరస్వతి మహారాజ్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తిరుమలాయపాలెం పీఏసీఎస్‌లో 193 మందికే రుణమాఫీ

తిరుమలాయపాలెం, జూలై 22: ప్రభుత్వం ప్రకటించిన లక్ష లోపు రుణమాఫీ గందరగోళంగా మారింది. తిరుమలాయపాలెం సొసైటీలో 1491 మంది రైతులు రూ.లక్షలోపు రుణమాఫీకి అర్హులు కాగా కేవలం 193 మందికి మాత్రమే రుణమాఫీ అయిందని బ్యాంకు అధికారులు తెలిపారు. తిరుమలాయపాలెం గ్రామీణా వికాస్ బ్యాంక్‌కు రుణమాఫీ తెలుసుకునేందుకు సోమవారం రైతులు వెళ్లారు. ఈ బ్యాంకులో 550 మంది రైతులకు రుణమాఫీ అయిందని మేనేజర్ అన్వేష్ తెలిపారు. ఎలాంటి గొడవ లేకుండా రైతులందరికీ ఒకేసారి రూ.2లక్షల రుణామాఫీ చేయాలని రైతులు కోరుతున్నారు.

అప్‌గ్రేడ్ స్కూళ్లకు టీచర్ల డిప్యూటేషన్

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 22: జిల్లాలోని అప్‌గ్రేడ్ అయిన ఆరు ఉన్నత పాఠశాలల్లో పాఠాలు బోధించేందుకు ఇతర పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లను డీఈవో సోమశేఖరశర్మ డిప్యూటేషన్‌పై నియమించారు. కూసుమంచి ఉన్నత పాఠశాలకు నలుగురు, యడవల్లి స్కూలుకు ముగ్గురు, లక్ష్మీపురం స్కూలుకు ముగ్గురు, చిలుకూరు ఉన్నత పాఠశాలకు నలుగురు, తుమ్మలపల్లి పాఠశాలకు ముగ్గురు, బాలాజీనగర్ పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించారు. ఖాళీలుండి బోధన అందకపోవడంపై ఫిర్యాదులు రావడంతో మంత్రుల సూచనల మేరకు డిప్యూటేషన్ పద్ధతిలో ఉపాధ్యాయులను కేటాయించినట్లు తెలుస్తోంది.

ఎలుకలమందు తాగి యువకుడి ఆత్మహత్య

మామిళ్లగూడెం, జూలై 22: కుటుంబ కలహాల నేపథ్యంలో ఎలుకల మందు తాగి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఖమ్మంలో సోమవారం వెలుగు చూసింది. త్రీటౌన్ పోలీసుల కథనం ప్రకారం.. శ్రీనివాసనగర్ ప్రాంతానికి చెందిన రహ్మత్‌పాషా (24) ఎలాంటి పనులు చేయకుండా మద్యం తాగుతూ తిరుగుతున్నాడు. దీంతో తల్లిదండ్రులు మందలిస్తూ వస్తున్నారు. వారిని బెదిరించాలనే ఉద్దేశంతో ఆ యువకుడు ఎలుకల నివారణకు వినియోగించే మందును ఈ నెల 16న తాగాడు. దీనిని గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే వైద్యం నిమిత్తం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మరణించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్త చేస్తున్నారు.

బైకును ఢీకొట్టిన కారు.. వ్యక్తి మృతి

'డీఎస్సీ'కి భార్యను తీసుకెళ్తుండగా మద్యం మత్తులో ఢీకొట్టిన కారు డ్రైవర్

మామిళ్లగూడెం, జూలై 22: మద్యం మత్తులో కారు నడుపుతున్న ఓ డ్రైవర్.. ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మరణించిన ఘటన ఖమ్మంలో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వన్‌టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. మహబుబాబాద్ జిల్లా బంగ్లాకు చెందిన జటంగి యాకయ్య (38) తన కుటుంబంతో కలిసి ఖమ్మం ముస్తాఫానగర్ శ్రీరాంనగర్‌లో ఉంటున్న అత్తగారి ఇంటికి వచ్చాడు. భార్య గౌతమికి హైదరాబాద్‌లో డీఎస్సీ పరీక్ష ఉండడంతో వారి ఇద్దరూ ద్విచక్రవాహనంపై సోమవారం తెల్లవారుజామున 1:30 సమయంలో ఖమ్మం కొత్త బస్టాండ్‌కు బయలుదేరారు. అదే సమయంలో ఖమ్మం పార్సిబంధం ప్రాంతానికి చెందిన సిరిగిరి సమ్మరాజు అనే యువకుడు అతిగా మద్యం తాగి కారు నడుపుతూ వచ్చి ముస్తాఫానగర్ ప్రాంతంలో యాకయ్య, గౌతమి దంపతుల బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో యాకయ్య అక్కడికక్కడే మరణించాడు. గౌతమికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు గమనించి యాకయ్యను, గౌతమిని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. మృతుడి బంధువు వీరబోయిన లివిన్‌కుమార్ ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ సీఐ ఉదయ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉప